www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

మంగళవారం | 23 | డిసెంబర్ | 2025 | పేజీలు: 08




## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

2








# ఐపీఎల్ వేదికగా క్రికెట్ గ్రౌండ్

## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** మహబూబ్‌నగర్ క్రికెట్ గ్రౌండ్‌ను ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లకు అనువుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. కాకా వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా నిర్వహించిన అంతర్ జిల్లా టీ20 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజహరుద్దీన్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ..మిగతా 2లో



## వ్యాయామంతోనే శారీరక ధారుడ్యం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్‌లో రాష్ట్రస్థాయి బాడీ బిల్డర్స్ పోటీలు అభినందనీయం



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** వ్యాయామంతోనే శారీరక ధారుద్యం లభిస్తుందని తద్వారా ఆరోగ్యవంతమైన జీవితం లభిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ..మిగతా 2లో



## మందకొడి నుంచి వేగం పుంజుకోవాలి

జాతీయ రహదారి విస్తరణ పనుల్లో వేగం పెంచండి

శాఖల సమన్వయం లేకపోవడం మూలంగానే సమస్యలు

నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందే

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ఎంపీ రఘునందన్ రావుతో కలిసి జాతీయ రహదారి విస్తరణ పనులపై సమీక్ష

2

## పంచాయతీలు యావత్ దేశానికే ఆదర్శం

మాజీమంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :** తెలంగాణలో నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు యావత్ దేశానికే ఆదర్శమని, ఆ ఘనత ముమ్మాటికీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. సోమవారం నియోజకవర్గం ఆత్మకూర్ (ఎస్) మండలం నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణ స్వీకారోత్సవ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని గ్రామాలు తెలంగాణ ఏర్పాటు అనంతరం శరవేగండా అభివృద్ధి పథంలో..మిగతా 2లో

## ఐపీఎల్ వేదికగా క్రికెట్ గ్రౌండ్

**మొదటి పేజీ తరువాయి...**

యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జనుంపల్లి అనిరుధ్ రెడ్డి, గడ్డం వినోద్ వెంకటస్వామి పాల్గొని టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మహ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ ఈ వేదికను సద్వినియోగం చేసుకుని క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కాకా వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ ద్వారా యువ క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగుపర్చుకోవాలని సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మంచి ఆలోచనతో ప్రారంభించిన కార్యక్రమాలు ఎప్పుడూ మంచి ఫలితాలు ఇస్తాయని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి ఈ టోర్నమెంట్ గొప్ప అవకాశమని, తాను కూడా క్రీడాకారులకు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ అధ్యక్షులు శివసేన రెడ్డి, హెచ్‌సీఏ, డీసీఏ ప్రతినిధులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామంతోనే శారీరక ధారుడ్యం

**మొదటి పేజీ తరువాయి...**

షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్ లో రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్ కార్యక్రమాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 300 మందికి పైగా బాడీ బిల్డర్స్ అనేక విభాగాలకు చెందిన పహిల్వాన్లు ఈ ఈవెంట్ కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాడీబిల్డర్స్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రం, బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. మిస్టర్ లెజెండ్ పేరిట ఈ ప్రాంతంలో బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ రాష్ట్రస్థాయిలో పోటీలు పెద్ద ఎత్తున నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులు అబ్దుల్ ఖాదర్ జిలాని, మహమ్మద్ హబీబుద్దీన్ లను ప్రత్యేకంగా అభినందించారు. మొట్ట మొదటిసారిగా రాష్ట్రంలోని అనేక క్లబ్బులకు సంబంధించిన బాడీబిల్డర్స్ ఈ ప్రాంతానికి రావడం వారితో పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. తను ఎమ్మెల్యే అయ్యాక ఈ ప్రాంతంలో దాదాపు 12 జిమ్ములను ఓపెన్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ద్వారా మినీ స్టేడియంలో కూడా జిమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు ప్రోత్సాహం లభించిన విధంగానే వేమశాలలకు కూడా ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలకు చెందిన బాడీ బిల్డర్స్ స్థానిక ప్రముఖులు యువకులు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఇబ్రహీం, జాఫర్, సరఫరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలు యావత్ దేశానికే ఆదర్శం

**మొదటి పేజీ తరువాయి...**

నడుస్తున్నాయని అన్నారు. పోరాడి సాధించుకున్న మన తెలంగాణలో అన్ని గ్రామాల రూప రేఖలు మార్చుకున్నామని పేర్కొన్నారు. కెసిఆర్ హాయంలో పదేండ్ల పాటు గ్రామాలు ఎనలేని అభివృద్ధిని సాధించు కున్నాయని చెప్పారు.దేశంలోనే అభివృద్ధి చెందిన గ్రామాల్లో మొదటి పది తెలంగాణ గ్రామాలే ఉన్నాయని,మొదటి 20 గ్రామాల వారీగా చూసిన 19 స్థానాలను తెలంగాణ గ్రామాలే కైవసం చేసుకున్నాయని వెల్లడించారు.ఇప్పటికే పల్లె ప్రకృతి వనాలతో పచ్చదనం పెంచుకున్నామని,వాటి సంరక్షణకై ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ ట్యాంకుల ద్వారా మంచినీటి సమస్య తీర్చామని,గ్రామానికో ట్రాక్టర్, వైకుంఠ ధామాలు,రోడ్లు గ్రామానికి కావలసిన అన్ని సౌకర్యాలను పూర్తి చేసుకున్నట్లు చెప్పారు.అందుకే మన తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచాయని స్పష్టం చేశారు.ఎన్నికలప్పుడే రాజకీయాలు ఉండాలి తప్ప తదనంతరం గ్రామాలను ఐక్యతతో కలిసి అభివృద్ధి చేసుకుందామని సూచించారు. ఇదే కెసిఆర్ నేర్పిన అభివృద్ధి మంత్రమని,ఈ మార్గంలోనే అభివృద్ధి సాధ్యం అయ్యిందని తెలిపారు.అంతకు ముందు మండలంలోని నెమ్మికల్ దండు మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన, నూతన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు,వార్డు మెంబర్లను ఆయన సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్.ఐ.ఆర్)లో భాగంగా 2025 ఓటర్ జాబితాను 2002 ఎస్.ఐ.ఆర్ తో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి వీసి లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ లో భాగంగా 2002 ఓటర్ జాబితాతో 2025 ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఎస్.ఐ.ఆర్ 2002 ను ఎస్.ఎస్.ఆర్ 2025 లింకేజీ ప్రక్రియ, అదేవిధంగా 2002 ఓటర్లతో వారి కుటుంబ సభ్యుల లింకేజీ ప్రక్రియ బూత్ స్థాయి అధికారులతో వేగవంతంగా పూర్తి చేయించాలని అన్నారు. వీసీ అనంతరం తహసీల్దార్లతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్.ఐ.ఆర్)లో భాగంగా 2025 ఓటర్ జాబితాను 2002 ఎస్.ఐ.ఆర్ తో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వనపర్తి లో ఇప్పటివరకు 48.96 శాతమే పూర్తి చేశారని, ప్రక్రియను మరింత వేగవంతం చేసి లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రతిరోజు ప్రతి మండలం నుంచి 100 మందిని మ్యాపింగ్ చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ విషయంపై బూత్ స్థాయి అధికారులకు సూచనలు చేయాలని, 10 శాతం కన్నా తక్కువ ఉన్నవారికి షోకాస్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా ఎన్నికల సంఘం ఆదేశించిన ప్రకారం ఓటరు జాబితాలో బ్లర్ గా ఉన్న ఫోటోలను పోలింగ్ కేంద్రాల వారీగా గుర్తించి ఫామ్ 8 ద్వారా ఫోటోలను బిఎల్ఓ లతో అప్డేట్ చేయించే ప్రక్రియను కూడా పూర్తి చేయాలన్నారు. ఈ ప్రక్రియ వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో తహసిల్దార్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మందకొడి నుంచి వేగం పుంజుకోవాలి

**జాతీయ రహదారి విస్తరణ పనుల్లో వేగం పెంచండి**

**శాఖల సమన్వయం లేకపోవడం మూలంగానే సమస్యలు**

**నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందే**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**ఎంపీ రఘునందన్ రావు తో కలిసి జాతీయ రహదారి విస్తరణ పనులపై సమీక్ష**



**పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి :** మదీనాగూడ నుండి సంగారెడ్డి చౌరస్తా వరకు చేపడుతున్న 65వ నంబర్ జాతీయ రహదారి విస్తరణ పనులు మందకొడిగా సాగుతున్నాయని.. శాఖల మధ్య సమన్వయం లేకపోవడం మూలంగా

ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జాతీయ రహదారుల సంస్థ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఆర్ అండ్ గెస్ట్ హౌస్ లో మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి ఎమ్మెల్యే జాతీయ రహదారుల సంస్థ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..బిహెచ్ఇఎల్ నుండి రుద్రారం వరకు జాతీయ రహదారి విస్తరణ పనులు మందకొడిగా సాగుతూ ఉండడం వల్ల నిత్యం రహదారిపై ప్రయాణించే లక్షలాదిమంది ప్రయాణికులు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇస్నాపూర్, లక్డారం, రుద్రారం తదితర గ్రామాల పరిధిలో మంచినీటిని సరఫరా చేసే పైపులైన్లు ధ్వంసం కావడం మూలంగా కాలనీలకు మంచినీటి సరఫరా నిలిచి, తాగునీటి కొరత ఏర్పడుతోందని.. ప్రజలు తిరగబడే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు..ఈ అంశంపై పలు సందర్భాల్లో అధికారుల దృష్టికి తీసుకొని వచ్చినప్పటికిని స్పందన లేకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడమే ఇందుకు కారణమఅని పేర్కొన్నారు. వర్షపు నీటిని తరలించేందుకు సర్వీస్ రోడ్డుపై నిర్మిస్తున్న కాలువల నిర్మాణాల్లో నాణ్యత లేకపోవడం మూలంగా ప్రారంభానికి ముందే కూలిపోతున్నాయని తెలిపారు. విస్తరణ పనుల్లో వేగం పెంచకపోతే రాబోయే రోజుల్లో మరిన్ని ఇబ్బందులు తలితే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.మరో నెల రోజుల్లో తిరిగి సమావేశమై పూర్తిస్థాయిలో నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ, ట్రాఫిక్ సిఐ లాలు నాయక్, విద్యుత్ శాఖ డిఈ భాస్కర్, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆన్‌లైన్ మోసాలపై అవగాహన

**ముఖ్య అతిథిగా హాజరైన ఐపీఎస్ అధికారి హర్షవర్ధన్**

**ఆత్మీయ అతిథిగా పరితోష్ పంకజ్**



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్బీ) సహకారంతో,హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం'మోసాలకు పూర్తి విరామం'(ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్) పేరిట అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.తెలంగాణ అంతటా ప్రజల అవగాహనను పెంపొందించడం,సైబర్ నేరాలను నివారించడం లక్ష్యంగా ఆరు వారాల రాష్ట్రవ్యాప్త ప్రచారంలో భాగంగా దీనిని ఏర్పాటు చేశారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసు సూపరింటెండెంట్ హర్షవర్ధన్, ఐపీఎస్,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాల ముప్పు,సైబర్ నేరస్థులు ఉపయోగించే సాధారణ మోసపూరిత పద్ధతులను వివరించారు.ప్రతి ఒక్కరూ సైబర్ మోసానికి గురయ్యే అవకాశాలున్నాయని,మొబైల్ పరికరాలలో హానికరమైన సాఫ్ట్ వేర్ ను సులభంగా ఇన్ స్టాల్ చేయవచ్చున్నారు. ఇది బ్లాక్ మెయిల్,దోపిడీ,డేటా దుర్వినియోగానికి దారితీయొచ్చని ఆయన హెచ్చరించారు.ఆన్ లైన్ గేమింగ్, ఆన్ లైన్ బెట్టింగ్ (ఇది తెలంగాణాలో నిషేధించారు),ఆన్ లైన్ చాటింగ్ లో పాల్గొనేటప్పుడు విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఎందుకంటే, ఈ ప్లాట్ ఫారమ్ లు తరచుగా వినియోగదారులను తీవ్రమైన ఆర్థిక,వ్యక్తిగత ప్రమాదాలకు గురిచేస్తాయని హర్షవర్ధన్ తెలియజేశారు.సంగారెడ్డి పోలీసు సూపరింటెండెంట్ పరితోష్ పంకజ్, ఐపీఎస్,ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్నారు.ఓటీపీ మోసం,పెట్టుబడి మోసం,పార్శిల్ మోసం,డిజిటల్ అరెస్టు స్కామ్ లు,హానికరమైన ఏపీకే ఫైల్ ట్రాపులు,నకిలీ సోషల్ మీడియా ప్రొఫైళ్లతో సహా ప్రజలను ప్రభావితం చేసే వివిధ రకాల ఆన్ లైన్ మోసాల గురించి ఆయన వివరించారు.సైబర్ నేరాలకు దారితీసే సాధారణ తప్పులను ఎత్తిచూపారు.ఈ మోసం బారిన పడినవారు తక్షణమే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930కి కాల్ చేయడం ద్వారా,లేదా మోసం జరిగిన గంటల వ్యవధిలోనే ఇఎవవతీఇతీతివవ.ఐనీల.తిని ఫిర్యాదు చేయడం ద్వారా ఫలితం ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్,డీన్-కోర్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి అధ్యక్షత వహించారు. సైబర్-సురక్షిత తెలంగాణను నిర్మించడంలో సహాయపడటానికి వ్యక్తిగత సమాచారాన్ని కాపాడుకోవడానికి, అనుమానాస్పద లింకులు,ఫోన్ కాల్ లను నివారించడానికి,ఆన్ లైన్ లావాదేవీలను ధృవీకరించడానికి,సైబర్ అవగాహనను ప్రోత్సహించడానికి విద్యార్థులతో సైబర్ భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.అవగాహనా కార్యక్రమంలో భాగంగా,పోస్టర్లు, ఆడియో క్లిప్పులు,జింగిల్స్,ఇతర సమాచారా సామాగ్రిని ఆవిష్కరించి,విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి నోడల్ అధికారి డీఎస్సీ కే.వీ.సూర్యప్రకాశ్,బీటెక్ తొలి ఏడాది సమన్వయకర్త ప్రొఫెసర్ పి.త్రినాథరావు సమన్వయం చేశారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి అదనపు ఎస్పీ శ్రీనివాసరావు,పటాన్ చెరు ఎస్ హెచ్ వో వినాయక్ రెడ్డి, టీసీఎస్ బీ ఇన్ స్పెక్టర్ రవి,ఎస్ బీ ఇన్ స్పెక్టర్ నాగరాజు తదితరులు కూడా పాల్గొన్నారు.






## జాతీయ లోక్ అదాలత్ ద్వారా 4881కేసులు పరిష్కారం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, ఆదివారం నిర్వహించిన లోక్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 4881 కేసులు పరిష్కరించబడ్డాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 82 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన మొత్తం కేసుల్లో కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -700, ఈ పెట్టి కేసులు -1669, డ్రంకెన్ అండ్ డ్రైవ్ మోటార్ వెహికల్ చట్టం కేసులు-2291, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు 61 పరిష్కారం కాగా, సైబర్ కేసులు 159 పరిష్కరించడం ద్వారా బాధితులకు సంబంధించి వివిధ బ్యాంక్ ఖాతాల్లో నిలుపుదల చేసిన 82,65,306/- రూపాయలు బాధితులకు అందజేశాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు వెలుబడించిందని తెలిపారు. అత్యధిక కేసులను పరిష్కరించిన విషయంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ 6వ స్థానంలో నిలవగా, ఎఫ్.ఐ.ఆర్ కేసుల్లో 4 స్థానం సాధించింది. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు.

అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన హర్షవర్ధన్



**వరంగల్, అక్షిత బ్యూరో ;** స్కూల్ గేమ్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో 20 నుండి 22వ తారీకు వరకు జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ జూడో పోటీల లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల దేశాయిపేట విద్యార్థి జన్ను హర్షవర్ధన్ 25 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించి 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికతయారు. జన్ను హర్షవర్ధన్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు భక్తి వీర సాయి ప్రసాద్ ఉపాధ్యాయ బృందం చక్రపాణి జీవన్ కుమార్, సరిత శైలజ హేమంత్ లు అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కన్నెబోయిన నిశాంత్ పాల్గొన్నారు.

# ఎల్లమ్మ భౌతికకాయానికి పుష్పమాలతో నివాళులు

**ప్రతి మనిషికి మానవత్వమే అసలైన సంపద**

**మంచి పనులే ప్రతి మనిషికి శాశ్వతం**

**ప్రేమ ఆదరణ నిజమైన జీవితం**

**సహాయం మనిషికి చేతకాకున్నా అపకీర్తి చేయొద్దు**

**మనిషికి పుట్టుక మరణం మధ్యే మనిషికి వచ్చే విలువ**

**గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మల్లెపాక వెంకటయ్య**



**నాగారం (మధు) అక్షిత న్యూస్ :** మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన చిప్పలపెల్లి ఎల్లమ్మ వయస్సు (95) ఆదివారం రాత్రి అనారోగ్యం కారణం చేత మృతి చెందగా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా లక్ష్మాపురం గ్రామపంచాయతీ నూతన వార్డు మెంబర్, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెపాక వెంకటయ్య మృతురాలి భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూమిపై పుట్టిన ప్రతి మనిషి ఏదో ఒకరోజు మరణించక తప్పదని, అయితే మనిషి బ్రతికినంత కాలం మనిషిగా జీవించడమే అసలైన గొప్పతనం అని పేర్కొన్నారు. పదిమందిలో మంచి పేరు సంపాదించుకోవడమే కాకుండా, తనకు చేతనైనంత వరకు సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని పిలుపునిచ్చారు. తోటి సాటి మనిషికి ఎలాంటి అపకీర్తి చేయకుండా, ప్రేమతో, అభిమానంతో, ఆదరణతో మెలగాలని అన్నారు. పుట్టినప్పుడు మనిషి ఏమి తీసుకురాడని, చనిపోయే రోజున కూడా ఏమి తీసుకుపోవడని, మధ్యలో బ్రతికే కొద్దికాలంలో చేసిన మంచి పనులే శాశ్వతంగా మిగిలిపోతాయని తెలిపారు. అవసర సమయంలో సహాయం చేయలేకపోయినా పర్వాలేదని, కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికి అపకీర్తి కలిగించకూడదని మానవ సమాజానికి విజ్ఞప్తి చేశారు. కలుపుగోలుగా, అందరితో స్నేహపూర్వకంగా వ్యవహరించినప్పుడే ఒక వ్యక్తికి సమాజంలో గౌరవం లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తడకమళ్ళ నాగమల్లయ్య, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మల్లెపాక యాకయ్య, జలగం అనిల్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిప్పలపెల్లి ముత్తయ్య, మల్లెపాక ముత్తయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చిప్పలపెల్లి లింగయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శాగంటి సుధాకర్, మల్లెపాక బన్నీ, కొమ్ము సైదులు, నరసయ్య, చంద్రయ్య, యాదమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానం ఉనికికి అర్థాన్ని ఇస్తుంది

## గీతంలో నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవంలో ప్రొఫెసర్ కన్నన్



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** జ్ఞానం ఉనికికి అర్థాన్ని ఇస్తుందని, మానవులను అన్ని ఇతర జాతుల నుంచి వేరు చేస్తుందని ప్రొఫెసర్ శ్రీనాథన్ కన్నన్ వ్యాఖ్యానించారు.గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత,గణాంక శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పుష్పాంజలి



ఘటించి,జ్యోతి ప్రజ్వలనతో ఈ వేడుకలను ప్రారంభించారు.జ్ఞానం జీవితాన్ని సౌకర్యవంతంగా చేయడమే కాకుండా నాగరితను నిలబెట్టి మానవాళిని శాశ్వతంగా ఉంచే సామర్థ్యాన్ని కలిగి ఉందని డాక్టర్ కన్నన్ నొక్కి చెప్పారు.మానవ జ్ఞానం నాగరికతకు,విశ్వాసానికి రెండింటికీ ఉద్దేశ్యాన్ని ఇవ్వగల అత్యంత శక్తివంతమైన సాధనంగా ఆయన అభివర్ణించారు.'పూర్ణాంక కారకం, ఫోరియర్ పరివర్తన,క్వాంటం అల్గోరిథంలు'అనే అంశంపై ప్రొఫెసర్ కన్నన్ ఉపన్యసించారు. క్వాంటం ఫ్యాక్టరింగ్ లో ఉన్న కీలక దశలను ప్రొఫెసర్ శ్రీనాథన్ కన్నన్ వివరించారు.ఈ కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా సభాధ్యక్షత వహించి,అతిథిని సత్కరించారు.కార్యక్రమ లక్ష్యాన్ని గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జాదవ్ గణేష్ వివరించారు.గణిత శాస్త్ర ఆలోచన మానవ డీఎన్ఏ, సంస్కృతిలో లోతుగా పొందుపరచబడిందని ప్రొఫెసర్ వంశీ కృష్ణ నార్ల పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి సమన్వయం చేయడంతో పాటు వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ కుమ్మరి,విద్యార్థి సమన్వయకర్తలు సహస్ర దీప, సుష్మిక తదితరులు పాల్గొన్నారు.

ముత్తంగిలోని మహాత్మా జ్యోతిబా ఫూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలకు చెందిన దాదాపు 100 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై,ఈ వేడుకలకు మరింత శోభను జోడించారు.

## గుడిసె వాసులకు పట్టాలు అందించాలి

### వరంగల్ ఎమ్మార్వో కార్యాలయం ముందు రిలే దీక్షలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ నగరంలోని 13వ డివిజన్ ఎంహెచ్ నగర్, 12వ డివిజన్ ఎన్,పి,ఆర్.నగర్, సుర్జిత్ నగర్, కాలనీ వాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరుతూ వరంగల్ ఎమ్మార్వో కార్యాలయం ముందు సిపిఎం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న స్థానిక ప్రజలు ఈ సందర్భంగా సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల రంగయ్య మాట్లాడుతూ గత 23 సంవత్సరాలు నుండి ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలు గత 23 సంవత్సరాలు నుండి నివాసం ఉంటున్నారు వారికి ఇంటి నెంబర్ కరెంట్ బిల్లు, రోడ్డు, డ్రైనేజీ, మంచినీళ్లు సౌకర్యాలు అన్ని ఈ ప్రభుత్వాలు కల్పించాయి కానీ ఇంటి పట్టాలు ఇవ్వడం మర్చిపోయారు కావున ఈ ప్రభుత్వం తక్షణమే ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో జిల్లాలోని పేద ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్, వాల్పదాస్ దుర్గయ్య, సిపిఎం పార్టీ కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్, శాఖ కార్యదర్శి అడ్డూరి బ్రహ్మం ఎండి రఫిక్, పార్టీ నాయకులు లలిత, ఎండి సలీమా, పెండ్యాల రాణి, దుర్గ భవాని, వెన్నం సమ్మయ్య, గూడూరి రజిత, వెన్నుపూస యశోద, ఎండి జరిన, ఎండి నజియా, కోట సుశీల తదితరులు పాల్గొన్నారు.

## కాకా వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం:15వ బెటాలియన్ కమాండెంట్ ఎన్.పెదబాబు



**సత్తుపల్లి , అక్షిత న్యూస్:** మాజీ కేంద్ర మంత్రి, తెలంగాణ ముద్దుబిడ్డ,దివంగత నాయకులు గడ్డం వెంకటస్వామి (కాకా) వర్ధంతి సందర్భంగా 15 వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ ఎన్. పెదబాబు కాకా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కమాండెంట్ ఎన్.పెదబాబు మాట్లాడుతూ కాకా వెంకటస్వామి కేవలం ఒక నాయకుడే కాదని, లక్షలాది మంది కార్మికుల, నిరుపేదల గొంతుకగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఒక సాధారణ కార్మికుడి స్థాయి నుండి కేంద్ర మంత్రి స్థాయి వరకు ఎదిగిన ఆయన జీవితం నేటి తరం నాయకులకు, యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ముఖ్యంగా పేదలకు గూడు కల్పించడం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని, వేలాది మందికి విద్యను అందించడం ద్వారా సమాజంలో వెలుగులు నింపారని వివరించారు. కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోతాయని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజ సేవలో ఆయన చూపిన చొరవను స్ఫూర్తిగా తీసుకుని బాధ్యతాయుతంగా మెలగడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా కమాండెంట్ పెదబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ ఏ. అంజయ్య . అసిస్టెంట్ కమాండెంట్ యస్.శ్రీధర్ రాజా మరియు ఆర్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, ఎ ఆర్ ఎస్ ఐలు, సిబ్బంది పాల్గొని కాకా కి నివాళులు అర్పించారు.

## నాగారం సర్పంచ్ లావణ్య ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు






**హనుమకొండ, అక్షిత ప్రతినిధి:** హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని నాగారం గ్రామ పంచాయతీ సర్పంచిగా ఎన్నికైన సందరాజు లావణ్య సంతోష్, ఉప సర్పంచ్ వాసుదేవ్, వార్డు నెంబర్ల చేత అధికారులు ప్రమాణస్వీకారం చేయించే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తొలుత ప్రమాణ స్వీకారానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజు ని శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.గ్రామస్తులు సర్పంచ్ సందరాజు లావణ్య ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతు గ్రామాభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా సర్పంచ్ పనిచేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేయాలని సూచించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, శుభ్రత, విద్య, ఆరోగ్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ గ్రామంలో ప్రధాన సమస్య అయిన కోతులు సర్పంచ్ అయిన మరుసటి రోజున కొండెంగను తెప్పించి కోతులను పట్టించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశారు. అలాగే గ్రామంలో రోడ్లు డ్రైనేజీలు సమస్యలు అన్నింటినీ ఒకటిగా పూర్తి చేస్తానని సర్పంచ్ లావణ్య గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా గెలుపొందిన సర్పంచ్ గువ్వల శిరీష వెంకటరమణ ప్రమాణ శ్రీకారం

### గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

### సర్పంచ్ గువ్వల శిరీష వెంకటరమణ





**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ మండలం అడ్లూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన గువ్వల శిరీష వెంకటరమణ ఈరోజు ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు అదేవిధంగా ఉపసర్పంచ్ ఉసిరికాయల శిరీష కొండలు మరియు వార్డు సభ్యులు చే ప్రమాణ స్వీకార కార్యక్రమం అధికారులు నిర్వహించారు ఈ సందర్భంగా నూతన సర్పంచి గువ్వల శిరీష వెంకటరమణ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరలా కృషి చేస్తానని గ్రామంలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ,శుభ్రత ,విద్యా, ఆరోగ్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని.ప్రజలు నాపై నమ్మకంతో ఓట్లేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని .వీధులు లైట్లు, డ్రైనేజీలు,రోడ్ల మరమ్మతులు, చేపడతానని తెలిపారు అదే విధంగా నూతనంగా గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వరప్రసాద్ రెడ్డి పాల్గొని వారిని ఘనంగా గజమాల శాలువాలతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నూతనంగా గెలుపొందిన సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు అందరూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషిచేసి గ్రామ ప్రజల మన్ననలు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# రాజ్యనగరం జాతరలో తాగుబోతుల వీరంగం

**మామూళ్ల మత్తులో ఎక్సైజ్ పోలీస్ శాఖ**

**అక్రమ మద్యం నకిలీ మాంసం అమ్మకాలు**

**ఎక్సైజ్ పోలీస్ సివిల్ పోలీస్ అండదండలు పుష్కలం**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి పట్టణానికి సమీపంలో కూత వేటు దూరంలో రాజనగరం జాతరలో అక్రమంగా మద్యం అమ్మకాలు నాణ్యతలేని మాంసం విక్రయాలు ఇష్టారాజ్యంగా కొనసాగుతున్న కూడా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు స్థానిక పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో జరిగే ఈ రాజనగరం జాతరలో ఇక్కడి ప్రత్యేకత పీకల దాకా తాగడం తాగిన మైకంలో చనిపోయిన గొర్రెలు మేకలు, వివిధ రోగాల బారిన పడి చనిపోతున్న గొర్రెలు మేకల మాంసం ఇక్కడ కాల్చిన మటన్ అమ్మకాలు జరుపుతున్నా కూడా సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు శానిటరీ ఇన్స్పెక్టర్, ఆహార భద్రత ఫుడ్ ఇన్స్పెక్టర్ అడ్రస్సు లేకుండా ముందుగానే కుమ్మక్కై మామూళ్లు దండుకొని ఈ వ్యాపారం కొనసాగిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఒకపక్క నీతి మాటలు నీతి మూటలు చెప్పే ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులు శాంతి భద్రతలు కాపాడే పోలీస్ శాఖ అధికారులు ఈ జాతరలో మద్యమం అమ్మకం తో పాటు మాంసం విక్రయాలు, జాతరలో తిను బండారాలు, కలుషిత ఆహారం విచ్చలవిడిగా రాజ్యం వేలుతున్న కూడా పట్టించుకునే నాథుడు దిక్కు లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి ముఖ్యంగా 25 సంవత్సరాల వయసు నిండకముందే యువత రాజనగరం జాతరలో తాగిన మైకంలో అల్లర్లు సృష్టిస్తూ ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్నా కూడా పోలీసులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చిన్న చిన్న విషయాలకు స్పందిస్తున్న పోలీసులు రాజనగరం జాతరలో విచ్చలవిడిగా మద్యమం అమ్మకాలు జరిపిన ఎందుకు పట్టించుకోవడం లేదని దానికి పోలీస్ శాఖతో పాటు ఎక్సైజ్ అధికారులు సమాధానం చెప్పాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఈ జాతరలో కాల్చిన మటన్ తోపాటు మద్యం అమ్మకాలకు కేరాఫ్ అడ్రస్ గా రాజనగరం జాతర ఒక ప్రత్యేకత పేరు పొందింది. ఈ జాతరలో అనేకమంది రాజకీయ ప్రముఖులు నాయకులు, సంబంధిత బాధ్యతగల అధికారులు కూడా అనుమతి లేని మద్యం సేవిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. గత కొన్ని రోజుల నుంచి ఈ జాతరలో యువకులు తాగిన మైకంలో అల్లరి సృష్టించి దాడులకు పాల్పడిన ఘటనలు ఉన్నప్పటికీ ఈ విషయం తెలిసినా కూడా పోలీసులు పట్టించుకోకుండా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లాలో అక్రమ మద్యమం అక్రమ సిట్టింగ్ బెల్ట్ షాపుల పై దాడులు నిర్వహించవలసిన స్థానిక ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో పడి వంతుకు గంతేస్తూ డ్యూటీలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత వనపర్తి జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులపై వెంటనే జిల్లా కలెక్టర్ చర్య తీసుకోవాలని అంతేకాక సంబంధిత పోలీసుల పైన కూడా జిల్లా ఎస్పీ కఠిన చర్యలు తీసుకొని ఈ రాజ్యనగరం జాతరలో అక్రమ మద్యం అమ్మకాలతో పాటు నాణ్యతలేని మటన్ ,చికెన్, తో పాటు జాతరలో తిను బండారాలు స్వీట్లు, కార, రకరకాల రంగులతో దుమ్ము ధూళి నా నాణ్యతలేని నూనెతో తినుబండారాలను విక్రయిస్తున్నారని ఇలాంటి వాటిపై చర్య తీసుకోవాల్సిన ఫుడ్ ఇన్స్పెక్టర్ కూడా వ్యాపారులతో కుమ్మక్కై ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని తెలుస్తుంది. అధికారులకు సంబంధం లేకపోతే ఎందుకు ఈ జాతరలో మద్యమం అమ్మకాలు మటన్ చికెన్ అమ్మకాలు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారని బహిరంగంగా రోడ్డు పక్కన అయ్యప్ప గుడి సమీపంలో ఈ దారుణం ప్రధాన రహదారి పెద్దమందడికి వెళ్లే రోడ్డు పక్కన దర్జాగా దౌర్జన్యంగా ఈ వ్యాపారం కొనసాగుతుంది. దీనికి సంబంధించిన అధికారులు బాధ్యత వహించాలని వెంటనే సమాధానం చెప్పాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. ఎక్కడ చూసినా అపరిశుభ్రతతో జాతరలో నాణ్యత ప్రమాణాలు లోపించి తిను బండారాలు ప్రజల అనారోగ్యానికి దారితీస్తున్నాయని కొంతమంది నకిలీ మద్యమం విక్రయాలు కూడా చేస్తున్నారని దర్జాగా జాతరలో మద్యం దుకాణం ఏర్పాటు చేసుకొని మందు అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఈ విషయంపై వెంటనే స్పందించాలని లేనిపక్షంలో అధికారుల అసమర్ధత అవినీతి బయటపెట్టక తప్పదని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్నట్లు కూడా ప్రజలు తెలిపారు.

# పంచాయతీని ప్రగతి పథంలో నడిపిస్తా

**రేగడి చిలుకమరి సర్పంచ్ శ్వేత శివారెడ్డి**




**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** రాజకీయాల కతీతంగా గ్రామాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్లడమే ప్రధాన ధ్యేయమని రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం గ్రామపంచాయతీ సర్పంచ్ శ్వేతా శివారెడ్డి వెల్లడించారు. సోమవారం గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సర్పంచ్ గా శ్వేతా శివారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం మాట్లాడుతూ ప్రధానంగా గ్రామంలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. పెద్ద గ్రామమైన రెగడ్చిలుకమరిలో అందర్నీ కలుపుకుపోయి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు ఎన్నికల అప్పుడే రాజకీయాలు తప్పించి మిగతా సమయాల్లో అభివృద్ధి కోసం పని చేయాలని కోరారు. ప్రజలకు ప్రధానంగా అవసరమైన తాగునీరు విద్యుతు విద్య రోడ్లు వంటి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రయత్నించనున్నట్లు వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# పాలన "జయప్రదం"గా సాగాలి

**ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**

**తీగాపూర్ సర్పంచ్ గా బీరంగూడ జయప్రద జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం..**

**హాజరైన మాజీ ఎంపిపి పిన్నింటి మధుసూదన్ రెడ్డి, పలువురు ప్రముఖులు**




**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** ప్రజా ఆశీస్సులతో సర్పంచిగా విజయం సాధించిన బీరంగూడ జయప్రద జగన్మోహన్ రెడ్డి తన పాలనను జయప్రదంగా సాగించాలని మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నగరకుంట నవీన్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం తీగాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన జయప్రద జగన్ మోహన్ రెడ్డి ప్రజల సమక్షంలో సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సర్పంచ్, వార్డు సభ్యులను శాల్వలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ఐదేళ్ల పాలనను కొనసాగించాలని కోరారు. కొత్తూరు మండల మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి సర్పంచ్ కి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో..గ్రామస్థులు, నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా

**భీమారంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా**

**సర్పంచ్ ఏలుకుర్తి గీతా వీరేశం**




**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని, భీమారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని నూతనంగా ఎన్నికైన భీమారం గ్రామ సర్పంచ్ ఏలుకుర్తి గీతా వీరేశం గుప్తా అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని బీమారం గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ఏలుకుర్తి గీతా వీరేశం గుప్తా, వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏలుకుర్తి గీతా వీరేశం గుప్తా మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనను ఆదరించి భారీ మద్దతుతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని, మౌలిక వసతుల కల్పనతో పాటు పరిశుభ్రత, తాగునీరు, డ్రైనేజీ, రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని సమిష్టిగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు.

ప్రమాణస్వీకార కార్యక్రమంలో మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, యువత, ప్రజలు నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాలనుండి ఆర్య వైశ్యులు ఎత్తున పాల్గొని నూతన సర్పంచ్, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి పూలమాల, శాల్వతో ఘనంగా సన్మానించారు.

## హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాతీయ గణిత దినోత్సవం



హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి: శ్రీరామనుజన్ జయంతి సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ నందు సోమవారం నాడు గణిత శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ గణిత శాస్త్ర పరిశోధనలో భారతీయుల కృషి వెలకట్టలేనిదని తెలుపుతూ భారతీయ గణిత శాస్త్రవేత్తల కృషిని కొనియాడారు. క్రీస్తు పూర్వం నుండే భారతీయులు గణిత శాస్త్రాన్ని ఉపయోగించి చంద్రునికి మరియు భూమికి మధ్య ఉన్న దూరాన్ని కచ్చితంగా లెక్కించ గలిగారని తెలిపారు. దేవాలయాలలో మరియు చారిత్రాత్మక కట్టడాలలో ఉన్న రేఖా శాస్త్ర గణితాన్ని వివరించారు. శ్రీ రామానుజన్ అతి చిన్న వయసులోని గణిత శాస్త్రంలో చేసిన పరిశోధనలు ప్రపంచ ఖ్యాతిని పొందాయని తెలిపారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర అధ్యాపకురాలు శ్రీమతి జి. లక్ష్మి 1729 సంఖ్యకు రామానుజన్ ఇచ్చిన వివరణను వివరించారు. విద్యార్థులకు క్విజ్ ను నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా శ్రీమతి కె రాజ్యలక్ష్మి వ్యవహరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి. అనిల్ కుమార్ బాలరాజు చంద్రమౌళి,నైనా దేవి విజయ అనిత షబీ ఫాతిమా శ్రీనివాస్ రమేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతనంగా గెలుపొందిన సర్పంచ్ మందుల నాగయ్య ప్రమాణ శ్రీకారం

### గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

### సర్పంచ్ మందుల నాగయ్య



కోదాడ అక్షిత ప్రతినిధి: కోదాడ మండలం గుడిబండ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన మందుల నాగయ్య ఈరోజు ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టారు అదేవిధంగా ఉపసర్పంచ్ ఇర్ల జై సింహారెడ్డి మరియు వార్డు సభ్యులు చే ప్రమాణ స్వీకార కార్యక్రమం అధికారులు నిర్వహించారు ఈ సందర్భంగా నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ మందుల నాగయ్య ఇర్ల జై సింహారెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరలా కృషి చేస్తానని గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి ,శుభ్రత ,విద్యా, ఆరోగ్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని. గుడిబండ ప్రజలు నాపై నమ్మకంతో ఓట్లేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని .వీధులు లైట్లు, డ్రైనేజీలు,రోడ్ల మరమ్మతులు, చేపడతానని తెలిపారు అదే విధంగా నూతనంగా గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వరప్రసాద్ రెడ్డి పాల్గొని వారిని ఘనంగా గజమాల శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నూతనంగా గెలుపొందిన సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు అందరూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషిచేసి గ్రామ ప్రజల మన్ననలు పొందాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు గుడిబండ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం

### సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



వనపర్తి, అక్షిత ప్రతినిధి : గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొత్తగా కొలువుతీరిన గ్రామ పాలకవర్గం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరై వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిశాయని గెలిచిన ఓడిన గ్రామంలో అందరు సమానమేనని పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధికి కొత్త పాలకవర్గం కృషి చేయాలని ఆయన అన్నారు.



ప్రతి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులందరూ గ్రామాభివృద్ధి కోసం పెద్ద జీతగాడిలా పనిచేసే అభివృద్ధి సాధించాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి టీంలో విజయం సాధించిన తొలి సర్పంచ్లు మీరని ప్రభుత్వానికి ఎక్కడ చెడ్డపేరు రాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. నెల రోజుల్లో గ్రామాలలో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరించి గ్రామాలను అద్దంలో తీర్చిదిద్దాలని సర్పంచ్లకు ఎమ్మెల్యే సూచించారు.

ఈ సందర్భంగా ఆయన ఖిల్లా ఘణపురం... మండలంలోని రోడ్డుమీద తండా, ఖిల్లా ఘణపురం సోలిపురం పెద్దమందడి మండలం వీరాయపల్లి, పామిరెడ్డిపల్లి, చిన్న మందడి,పెద్దమందడి

**పెబ్బేరు మండలం..**

తోమాలపల్లి, శాఖాపురం వై కంచిరావుపల్లి గ్రామాలలో నిర్వహించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల, ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాలకు కావలసిన నిధులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేస్తుందన్నారు. పెద్ద ఎత్తున అవసరమయ్యే పనులకు ఎమ్మెల్యే నిధుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధుల నుంచి నిధులు రాబట్టి అభివృద్ధి చేసుకుందామని సర్పంచులు గ్రామాలలో మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలే డబ్బులిచ్చి సర్పంచ్‌ను గెలిపించారు

### ప్రలోభాలకు చెక్? ప్రజాస్వామ్యానికి జై!

### మునిపంపుల ఆదర్శం: ప్రజాస్వామ్యానికి నిదర్శనం

రామన్నపేట అక్షిత ప్రతినిధి: ఎన్నికలు అంటే డబ్బు, మద్యం, ప్రలోభాలు తప్పవన్న భావన రాజకీయ వాస్తవంగా మారిన ఈ కాలంలో, యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామం ఒక అరుదైన ప్రజాస్వామ్య తీర్పు చెప్పింది. ఈ గ్రామంలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలూ పోటీ చేయగా, సర్పంచ్ ఎన్నికలో త్రిముఖ పోటీ నెలకొంది. నోట్లు, మద్యం (చుక్క), మాంసాహారం (ముక్క), వెండి ఆభరణాల వంటి ప్రలోభాలకు పాల్పడిన రాజకీయాలను ప్రజలు తిరస్కరించి, నిజాయితీ, ప్రజాసేవనే మూలధనంగా ఉన్న యువ నాయకుడిని స్పష్టమైన మెజార్టీతో గెలిపించారు.

ఈ ఎన్నికలో పోటీ కేవలం ఓట్లకే పరిమితం కాలేదు. ఒకవైపు డబ్బు, మద్యం, బహుమతులు, వెండి ఉంగరాల వంటి ప్రలోభాల రాజకీయాలు; మరోవైపు ఒక్క రూపాయి కూడా ఓటు కొనడానికి వినియోగించని నిజాయితీ రాజకీయాలు?ఈ రెండు ధోరణుల మధ్యే ముని పంపుల ప్రజలు స్పష్టమైన తీర్పు చెప్పారు.

ప్రలోభాలను ఎంచుకోకుండా, ప్రజా సమస్యలు తెలిసిన, ప్రజల మధ్యే జీవించిన సీపీఐ(ఎం) (మార్క్సిస్టు) పార్టీకి చెందిన యువ కార్యకర్త బొడ్డుపల్లి వెంకటేశానికి అండగా నిలబడ్డారు.





సర్పంచ్‌గా ఎన్నికైన బొడ్డుపల్లి వెంకటేశం రాజకీయ వారసత్వం లేని సాధారణ యువకుడు. విద్యార్థి ఉద్యమాల నుంచి ప్రజా ఉద్యమాల వరకు సాగిన ఆయన పోరాటాలు గ్రామ ప్రజలకు సుపరిచితమే. త్రాగునీరు, ఉపాధి, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సమస్యలపై ఆయన చేసిన నిరంతర పోరాటాలే ప్రజల విశ్వాసానికి ప్రధాన కారణమయ్యాయి. అందుకే ఈ ఎన్నికలో ఆయన ఒంటరిగా పోటీ చేయలేదు?గ్రామ ప్రజలే ఆయన ప్రచార బృందంగా మారారు.

ఇంటింటా చందాలు, ప్రచార వ్యయం, ఎన్నికల ఏర్పాట్లు?అన్నింటినీ ప్రజలే భరించారు. ఓటు కొనకుండా, ప్రజలే డబ్బులు ఇచ్చి తమ అభ్యర్థిని గెలిపించడం ఈ గ్రామంలో కొత్త రాజకీయ సంస్కృతికి నాంది పలికింది. ఫలితంగా 454 ఓట్ల మెజార్టీతో ప్రజలు తమ తీర్పును స్పష్టంగా ప్రకటించారు. ఇది కేవలం గెలుపు మాత్రమే కాదు; డబ్బు రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన బలమైన చెంపపెట్టు.

ఈ పరిణామం భవిష్యత్తు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుంటే మరింత ప్రాధాన్యం సంతరించుకుంటుంది. రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా ఇలాంటి ప్రజా స్పృహ అవసరం. డబ్బు, మద్యం తీసుకుని ఓటు వేస్తే పాలన ప్రజల చేతుల్లో ఉండదు. ప్రజల కోసం పనిచేసే, ప్రజల మధ్యే జీవించిన నాయకులకు అవకాశం ఇచ్చినప్పుడే స్థానిక సంస్థలు నిజమైన అభివృద్ధికి వేదికలవుతాయి.

ఇలాంటి గ్రామాలు, ఇలాంటి నాయకులు ముందుకు రావాలంటే ప్రజలతో పాటు ప్రభుత్వాల బాధ్యత కూడా అంతే కీలకం. నైతిక ఎన్నికలను ప్రోత్సహించే విధానాలు, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే చర్యలు తీసుకుంటే ముని పంపుల వంటి గ్రామాలు రాష్ట్రవ్యాప్తంగా రూపుదిద్దుకుంటాయి.

ప్రజాస్వామ్యానికి బలం డబ్బులో కాదు?ప్రజల చైతన్యంలోనే ఉందన్న సత్యాన్ని ఈ గ్రామం మరోసారి గుర్తు చేసింది.

మునిపంపుల ఇచ్చిన తీర్పు ఒక గ్రామ కథ మాత్రమే కాదు. రేపటి రాజకీయాలకు హెచ్చరిక. ప్రజలకు ధైర్యం. పాలకులకు దిశానిర్దేశం.

# మర్రి కుంట తండా గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

### సర్పంచ్ బానోతు రోజా లక్ష్మణ్ నాయక్ బాధ్యతల స్వీకరణ



**తిరుమలగిరి ,అక్షిత ప్రతినిధి:** మర్రి కుంట తండ గ్రామ పంచాయతీలో నూతన పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌గా బానోతు రోజా లక్ష్మణ్ నాయక్, ఉపసర్పంచ్ బానోతు సంధ్య శ్రీనివాస్ తో పాటు వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణస్వీకారం చేసి తమ బాధ్యతలను స్వీకరించి. గ్రామ సర్పంచి బానోతు రోజా లక్ష్మణ్ నాయక్ పదవి ప్రమాణ స్వీకారం సందర్భంగా




గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా మర్రి కుంట తండ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోతు రోజా లక్ష్మణ్ నాయక్ వారు మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో గ్రామాభివృద్ధి దిశగా కృషి చేసి, ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ. గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పారదర్శక పాలన అందిస్తూ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశుభ్రత, సంక్షేమ పథకాల అమలులో నూతన పాలకవర్గం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో నూతన ఉత్సాహం నెలకొనగా, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నూతన పాలకవర్గానికి మద్దతు తెలిపూ తు ప్రమాణస్వీకారం రోజున అన్నదానం గ్రామ ప్రజల ఆకలి తీర్చేందుకు కార్యక్రమాన్ని చేపట్టినదుకు గ్రామ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, గ్రామ సెక్రటరీ ఇర్ఫాన్, మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, జిల్లా యువజన అధ్యక్షులు గ్రామ ఎన్నికల ఇన్చార్జి కందుకూరి అంబేద్కర్, జంపాల బిక్షం, తుంగతుర్తి నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు భాస్కర్ నాయక్, మాజీ కౌన్సిలర్ భాస్కర్ నాయక్, సంత్ సేవాలాల్ మండల కమిటీ అధ్యక్షులు బానోతు రాములు నాయక్, శ్రీనివాస్, దేవా,గ్రామ పెద్దలు బానోతు రందన్ నాయక్, మాలోతు సోమ్లా నాయక్, మంగు నాయక్, శ్రీను ,టికం నాయక్, కిషన్ నాయక్, రాజు, లింగ, రవీందర్, యాకు, లింగ నాయక్, హరి, రవి, నరేష్, గ్రామ పెద్దలు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిలబడితే జైలుకు తప్పదా

### ఎన్ఐఏ చర్యలు రాజ్యాంగ విరుద్ధం ప్రజా గొంతులను నొక్కే ప్రయత్నం

### ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసులపై అణచివేత

### దండకారణ్యంలో దోపిడీ దేశమంతా అణచివేత

### ఎన్కౌంటర్లు అరెస్టులు పాలకుల ఆయుధాలు అయ్యాయి

### గాదె ఇన్నయ్య విడుదలే ప్రజాస్వామ్య రక్షణ

### సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాండారి డేవిడ్ కుమార్



**నాగారం అక్షిత న్యూస్ :** ఇన్విస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) ద్వారా గాదె ఇన్నయ్యను అక్రమంగా అరెస్టు చేయడం దేశంలో ప్రజాస్వామ్యం ఎంతటి ప్రమాదంలో ఉందో స్పష్టంగా చూపిస్తోంది అని మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాండారి డేవిడ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలం జాఫర్ ఘడ్ గ్రామంలో ఉన్న మా ఇల్లు అనే పేద పిల్లల ఆశ్రమం వద్ద, ఎలాంటి నోటీసులు లేకుండా, చట్టపరమైన నిబంధనలను పక్కన పెట్టి గారే ఇన్నయ్యను అరెస్టు చేయడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైన చర్య అని తెలిపారు. ఇటీవల కాలంలో ఆపరేషన్ కగారి పేరుతో కేంద్ర ప్రభుత్వం దండకారణ్య ప్రాంతంలో, ముఖ్యంగా చత్తీస్ ఘడ్ లో, ఆదివాసులపై, విప్లవ ఉద్యమాలపై అణచివేత చర్యలను తీవ్రతరం చేస్తుందని అన్నారు. ఎన్కౌంటర్ల పేరుతో జరుగుతున్న హత్యలను ప్రశ్నించిన వారిని, ఖండించిన వారిని దేశద్రోహులుగా చిత్రీకరించడం అత్యంత ప్రమాదకరమైన ధోరణిగా మారిందన్నారు. ప్రజలను చంపడాన్ని ఖండించడం నేరమైతే, ప్రజాస్వామ్యమే నేరంగా మారినట్లే అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. గత సంవత్సర కాలంగా దండకారణ్య ప్రాంతంలోని అపార ఖనిజ వనరులను దేశీయ, విదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పగించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అడవులు, ఆదివాసీ భూములను కార్పొరేట్లకు తాకట్టు పెడుతోందని ఆరోపించారు. ఈ దోపిడీకి వ్యతిరేకంగా నిలబడుతున్న ఉద్యమాలను అణచివేయడానికే ఈ ఎన్కౌంటర్లు, అక్రమ అరెస్టులు, తప్పుడు కేసులు ఆయుధాలుగా మారాయని అన్నారు. గాదె ఇన్నయ్య అరెస్టు కూడా ఈ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడిన గొంతును మూగబెట్టే ప్రయత్నంలో భాగమేనని స్పష్టం చేశారు. పేద పిల్లల ఆశ్రమం వద్ద అరెస్టు చేయడం అంటే కేవలం ఒక వ్యక్తిని లక్ష్యంగా చేసుకోవడం కాదు, సమాజ సేవ, ప్రజా ఉద్యమాలను కూడా నేరంగా ముద్ర వేయబడమేనని అన్నారు. ఈరోజు గాదే ఇన్నయ్య రేపు ఎవరో సామాన్య కార్యకర్త, ఎల్లుండి ప్రజల పక్షాన నిలబడే ఎవరైనా లక్ష్యంగా మారే ప్రమాదం ఉందని, ఇది ప్రజలందరికీ హెచ్చరిక అని తెలిపారు. దేశంలో రాజ్యాంగం ఇచ్చిన భావ ప్రకటన స్వేచ్ఛను, ప్రజాస్వామ్య హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదైతే, అదే ప్రభుత్వం వాటిని తొక్కేస్తుందని విమర్శించారు. ఎన్ఐఏ ను రాజకీయ ప్రత్యర్థులను, ప్రజా ఉద్యమాలను అణిచివేయడానికి ఉపయోగించుకోవడం ఆపాలని డిమాండ్ చేశారు. అందువల్ల గాదే ఇన్నయ్యను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని, ఆపరేషన్ కగారి పేరుతో జరుగుతున్న ఎన్కౌంటర్లపై న్యాయవిచారణ జరిపించాలని, ఆదివాసి భూములు, వనరులను కార్పొరేట్లకు అప్పగించే విధానాలను రద్దు చేయాలని, ప్రజాస్వామ్య హక్కులపై జరుగుతున్న అలిచివేతను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలంటే ఈ అక్రమ అరెస్టుపై ప్రజలంతా సంఘటితంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.

# నూతన సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకట్ రెడ్డి



**మోటకొండూర్ అక్షిత న్యూస్:** మండలం కొండపురం నూతన గ్రామ సర్పంచ్ గా కొప్పుల వెంకట్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఊరికి ఎంతో రుణపడి ఉంటానని గ్రామ అభివృద్ధి నా లక్ష్యంగా నాతోటి పాలకవర్గం సమన్వయంతో గ్రామ పెద్దల సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొప్పుల మహేందర్ రెడ్డి ,వార్డు సభ్యులు కొండ పంచాక్షరి, తుమ్మల సంపత్ రెడ్డి,గుడ్డేటి రమేష్ అనూష, పీసరి మీనా, కొప్పుల సుభద్ర, కొప్పుల మల్లారెడ్డి,పంజాల వనిత,గుడ్డేటి సుభాష్,చాడ శశిధర్ రెడ్డి,సెక్రెటరీ కోలా కోటేష్, కారోబార్ సిర్పంగ భాష, గ్రామ ప్రజలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు,

# క్రీడలతో ఆత్మవిశ్వాసం క్రమశిక్షణ

### టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్





**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** ఆటలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ఐజేయు కార్యదర్శి మధు గౌడ్ అన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని గోపాలపేట రోడ్ లో ఉన్న సెయింట్ థామస్ పాఠశాలలో ఛాంపియన్షిప్ వాలీబాల్ పోటీలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. క్రీడల వల్ల విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని, క్రమశిక్షణను, శారీరక దృఢత్వాన్ని కలగజేస్తాయని చెప్పారు. ప్రధానంగా వాలీబాల్ క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. వనపర్తి విద్యతో పాటు క్రీడలకు ఎంతో ప్రసిద్ధి చెందిందని ఇక్కడి క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించిన సందర్భాలు ఉన్నాయని వివరించారు. విద్యార్థులు చదువును కొనసాగిస్తూ ఉన్నతంగా రాణించాలని దీనికి తోడు క్రీడల వల్ల మంచి ఆరోగ్యంతో పాటు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలకు ఆస్కారం కల్పిస్తాయని అన్నారు. మొత్తం 15 జట్లు ఈ పోటీల్లో పాల్గొనగా నిర్వాహకులు పాఠశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్,తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఐ జె యూ)వనపర్తి జిల్లా అధ్యక్షుడు డి. మాధవరావు,యూనియన్ నాయకులు రవి కాంత్,పి ఈ టి లు ఉమాశంకర్,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

